
# ఉత్తర తెలంగాణలో మరో ఎన్నిక

- ఆశావాహులు ప్రయత్నాలు
- మేము సైతం అంటున్నఇండిపెండెంట్ అభ్యర్థులు

**టీ మీడియా, సెప్టెంబర్ 14, హైదరాబాద్ :**




త్వరలో జరగబోయే గ్రాడ్యుయేట్ ఎన్నికలు మూడు ప్రధాన పార్టీలకు సవాల్ గా మారనున్నాయి. ఇప్పటికే ఆశావాహులు ప్రయత్నాలు మొదలు పెట్టారు. అయితే కాంగ్రెస్ మరోసారి సిట్టింగ్ ఎమ్మెల్సీ అవకాశం ఇస్తుందా లేదా అనేది ఆసక్తిగా మారింది. ఇక బీఆర్ఎస్,బిజెపి బలమైన అభ్యర్థులను బరిలో నిలుపేందుకు ప్లాన్ చేస్తున్నారు.. ఇండిపెండెంట్ అభ్యర్థులు మేము సైతం అంటున్నారు. మొత్తానికి ఎమ్మెల్సీ ఎన్నికలు కూడా సాధారణ ఎన్నికలు తలపించునున్నాయి..త్వరలో జరగబోయే గ్రాడ్యుయేట్ ఎన్నికల పై ప్రధాన పార్టీలు ఫోకస్ చేస్తున్నాయి. ఇప్పటికే ఆశావాహులు పోటి చేయడానికి ప్రయత్నాలు మొదలు పెట్టారు. కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు ప్రతిష్టాత్మకంగా తీసుకుంటుండడంతో.. ఆయా పార్టీల మద్దతుదారులకు ట్రె యాంగిల్ ఫైట్ నెలకోనే అవకాశం ఉంది. కొన్ని నెలల్లోనే కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ పదవి కాలం ముగియనుంది.అయితే అధికార పార్టీ కాంగ్రెస్ పార్టీ మరోసారి సిట్టింగ్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి టిక్కెట్ ఇస్తుందా లేదా అనేది మాత్రం ఆసక్తిగా మారింది. కాంగ్రెస్ అధికారంలో ఉండడం, గ్రాడ్యుయేట్ సెగ్మెంట్ పరిధిలో ఆ పార్టీకి సంబందించిన ఎమ్మెల్యేలుండడంతో కలిసి వస్తుందని ఆశావాహులు భావిస్తున్నారట. దీంతో టిక్కెట్ పై ఆశలు పెరుగుతున్నాయి. అయితే కాంగ్రెస్ కొత్త వారికి అవకాశం ఇస్తుందా? లేదా జీవన్ రెడ్డికి ఛాన్స్ ఇస్తుందా అనేది స్పష్టత రావాల్సి ఉంది.గతంలో కంటే పార్టీ బలం పుంజుకోవడంతో ఈసారి బలమైన అభ్యర్థికి టిక్కెట్ ఇచ్చి గెలుపించుకోవాలని భారతీయ జనతా పార్టీ ప్లాన్ చేస్తోంది. ఈసారి బీజేపీలోను ఆశావాహుల సంఖ్య ఎక్కువగానే ఉంది. ప్రధానంగా సుగుణాకర్ రావు, రంజిత్ మోహన్, జగిత్యాల మాజి మున్సిపల్ చైర్మన్ భోగ శ్రావణి, బాస సత్యానారాయణ తోపాటు ఆదిలాబాద్, మెదక్, నిజామాబాదు కు చెందిన నేతలు ప్రయత్నాలు చేస్తున్నారు. ఆశావాహులు పార్టీ టిక్కెట్ కోసం ఆశిస్తున్నారు. ఇక బీఆర్ఎస్ లోనూ ఆశావాహులు ఎక్కువగానే ఉన్నారు. కరీంనగర్ మాజీ మేయర్ రవిందర్ సింగ్ ఇప్పటికే పోటిలో ఉన్నంటు ప్రచారం చేసుకుంటున్నారు. అదే విధంగా ప్రముఖ డాక్టర్ బీఎన్ రావు బీఆర్ఎస్ టికెట్ కోసం ప్రయత్నం చేస్తున్నారట. అయితే బీఆర్ఎస్ గెలిచే వారికి టిక్కెట్ ఇచ్చి.. వారికి సపోర్టుగా ముమ్మర ప్రచారం సాగించేలా ప్లాన్ చేస్తోందట.ప్రధాన పార్టీలు గెలుపు గుర్రాలను బరిలోకి నిలుపాలని ఇప్పటి నుంచే ప్లాన్ చేస్తుంటే.. ప్రముఖ విద్యా సంస్థల అధినేత నరేందర్ రెడ్డి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు పోటీకి సై అంటున్నారట. అయితే.. జాతీయ పార్టీలు టికెట్ ఇస్తే బరిలోకి దిగుతానని స్పష్టం చేస్తున్నారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు ఈసారి రసవత్తరంగా జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. మూడు ప్రధాన పార్టీల అభ్యర్థులకు పోటీగా.. ఇండిపెండెంట్ అభ్యర్థులు బరిలోకి దిగే అవకాశం ఉంది. మరి టిక్కెట్ ఇవ్వకపోతే సిట్టింగ్ ఎమ్మెల్సీ రియాక్షన్ ఎలా ఉంటుందో చూడాలి.ఉత్తర తెలంగాణలో ఈ ఎన్నికలు కీలకంగా మారనున్నాయి. ఇక్కడ మూడు పార్టీ లు బలంగా ఉన్నాయి. అంతేకాకుండా మూడు పార్టీల కీలక నేతలకు సవాలుగా మారనున్నాయి. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పైచేయి సాధించగా. బీజేపీ ఎంపీ ఎన్నికల్లో ఈ ఎమ్మెల్సీ పరిధిలో నాలుగు ఎంపీ సీట్లు గెలిచి.. సత్తాను చాటింది. బీఆర్ఎస్ అసెంబ్లీ ఎన్నికల్లో గట్టి పోటీ ఇచ్చినా.. ఎంపీ ఎన్నికల్లో ఏ మాత్రం ప్రభావం చూపలేకపోయింది. దీంతో ఈ మూడు పార్టీలకు ఈ ఎన్నికలు కీలకంగా మారాయి.



## మొక్కల పర్యవేక్షణ శూన్యం..

- పశువులకు ఆహారం

**టీ మీడియా, సెప్టెంబర్ 14, మహానంది:**

మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలోని ఆదర్శ పాఠశాల ఆవరణలోని మొక్కలు మేకలు, పశువులకు ఆహారంగా మారుతున్నాయి.వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా సుమారు 200 మొక్కలను అటవీ శాఖ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు నాటారు. ఉపాధ్యాయుల చొరవతో ప్రతిరోజు మొక్కలకు నీళ్లు పోస్తూ వాటిని సంరక్షించడం జరుగుతుంది. కానీ కొందరు పశువుల, మేకల కాపరులు స్కూల్ ఆవరణంలోనే, వాటిని మేపడం వలన నాటిన మొక్కలను ఆహారంగా తింటున్నాయి. మొక్కలను రక్షించడానికి పర్యవేక్షణ సరిగ్గా లేక, పశు వులకు ఆహారంగా మారిపోతున్నాయి.మొక్కలు నాటే లక్ష్యం బాగానే ఉన్నా, నాటిన తర్వాత వాటిని సంరక్షిస్తేనే, లక్ష్యం నెరవేరుతుందని, అధికారులు, ఉపాధ్యాయులు, మాటలు చెబుతున్నారే తప్ప వాటిని సంరక్షించాల్సిన బాధ్యతలు గాలికి వదిలేస్తున్నట్లు గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. ఈ పాఠశాలకి మూగ్గురు వాచ్మెన్లు ఉన్న కూడా, పశువులు మొక్కలు తినేటప్పుడు స్పందించడం లేదని తెలిపారు. ఈ పశువులు వల్ల,విద్యార్థులకు కూడా ఆటంకం కలుగుతుందన్నారు. మొక్కల రక్షణకు సరై న చర్యలు తీసుకోకపోవడంతో అవి ఎదగడం లేదని,అధికారులు స్పందించాలని స్థానికులు కోరుతున్నారు.

## జిఎం కార్యాలయంలో అన్నదాన కార్యక్రమం

**టీ మీడియా, సెప్టెంబర్ 14, గోదావరిఖని ప్రతినిధి:**



ఆర్. జీ-1, జిఎం కార్యాలయంలో గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నెలకొన్న వినాయక మండపం వద్ద శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్. జీ-1, ఏరియా జిఎం లలిత్ కుమార్, సేవా అధ్యక్షురాలు అనిత లలిత్ కుమార్ పాల్గొనిప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ జిఎం ఆఫీసులోని అధికారులు, ఆఫీస్ స్టాఫ్ కలిసి ఎంతో భక్తి శ్రద్ధలతో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం ఆనందదాయకం అని అన్నారు. స్వామివారి కృపా కటాక్షాలు వారియందు ఉంటాయని భగవంతుని ప్రార్థించారు. ఇదే స్ఫూర్తితో అందరూ కలిసికట్టుగా ఐక్యతగా ఉంటూ కలిసి పనిచేసే సంస్థ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఆ వినాయకుడు అనుగ్రహం ప్రతి ఒక్క ఉద్యోగిపై ఉండాలని అదేవిధంగా సంస్థ నిర్దేశించిన రక్షణతో సాధించాలని సూచించారు. అనంతరం జీఎం లలిత్ కుమార్ అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిఎం సేఫ్టీ కేహెచ్ఎన్ గుప్తా, జిఎం క్వాలిటీ కే వి రావు, ఏఐటీయూసీ బ్రాంచి సెక్రటరీ ఆరెల్లి పోశం, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, దాసరి వెంకటేశ్వరరావు, చంద్రశేఖర్, నాగేశ్వరరావు, చిలక శ్రీనివాస్, ఆంజనేయ ప్రసాద్, ప్రభాకర్,ధనలక్ష్మి బాయ్, వీరారెడ్డి, హనుమంతరావు, దేవచారి, ఇందూరి సత్యనారాయణ, ఇతర అధికారులు,జీఎం ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## అవార్డ్ గ్రహీతను సన్మానించిన జిల్లెల చిన్నారెడ్డి

**టీ మీడియా, సెప్టెంబర్ 14, వనపర్తి బ్యూరో :**

రాష్ట్ర ఉత్తమ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అవార్డ్ గ్రహీత పలుస శంకర్ గౌడ్ ను రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డా.జిల్లెల చిన్నారెడ్డి వనపర్తిలోని ఆయన నివాసంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ గత ముప్పై అయిదు సంవత్సరాలుగా విద్యాశాఖకు శంకర్ గౌడ్ చక్కటి సేవలందించడమేగాక సమాజ సేవలోనూ ముందుంటున్నారని కొనియాడారు.ఈనాటి కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ రాజేంద్రప్రసాద్,మాజీ ఎంపీటీసీ ఎల్లాస్వామి, నాయకులు రాములు యాదవ్,అశోక్ రెడ్డి, వేణాచారి,రేడియంట్ స్కూల్ అధినేత దేశ్ రాములు,వ్యాఖ్యాత బైరోజు చంద్ర శేఖర్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

- మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్

**టీ మీడియా, సెప్టెంబర్ 14, వనపర్తి బ్యూరో :**



వనపర్తి జిల్లా కేంద్రంలో నాగవరం 11 వ వార్డులో మరణించిన రేకులపల్లి నాగన్న కుటుంబానికి 5000/- రూపాయలు ఆర్థిక సాయం అందజేసి వారి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి . వనపర్తి పట్టణంలో నాగవరం 11 వ వార్డుకు చెందిన రేకులపల్లి నాగన్న మరణించడం జరిగింది. స్థానిక కౌన్సిలర్ సుమిత్ర యాదగిరి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి కి సమాచారం ఇవ్వగా ఎమ్మెల్యే ఆదేశాల మేరకు వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ ద్వారా ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. వనపర్తి మున్సిపల్ చైర్మన్ పుట్టపాక మహేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరు కలిసి మరణించిన రేకులపల్లి నాగన్న మృతదేహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇవ్వడం జరిగింది.

## కానిస్టేబుల్ సస్పెన్షన్ చేసిన జిల్లా ఎస్పీ

**టీ మీడియా, సెప్టెంబర్ 14, వనపర్తి బ్యూరో :**

వనపర్తి జిల్లా పెబ్బేరు మండల పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ ఎస్. రాజేంద్రప్రసాద్ పిసి నెంబర్ 2456 పై సస్పెన్షన్ వేటు పడింది. విధుల్లో అలసత్వం వహించినందుకు సస్పెండ్ చేస్తున్నట్లు వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఉత్తర్వులు జారీ చేశారు.రాజేంద్రప్రసాద్ పెబ్బేర్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తుండగా, ఎస్పి ఉత్తర్వుల మేరకు వనపర్తి పట్టణం నందు ట్రాఫిక్ విధుల గురించి వెళ్లాలని పెబ్బేరు ఎస్సై రాజేంద్రప్రసాద్ కు తెలిపారు. అతను ట్రాఫిక్ డ్యూటీ కి వెళ్ళను అని ఎస్సై దగ్గర గొడవ పెట్టుకొని ఎస్సై వ్యక్తిగత లాప్ టాప్ పగలకొట్టడం జరిగింది. ఇట్టి విషయమును ఎస్సై ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేశారు. కొత్తకోట సీఐ ఈ వ్యవహారంపై విచారణ జరిపి, జిల్లా ఎస్పీ కి నివేదిక పంపనైనది. కొత్తకోట సీఐ నివేదిక పై జిల్లా ఎస్పీ రాజేంద్రప్రసాద్ కానిస్టేబుల్ ను సస్పెండ్ చేయడం జరిగినది. విధుల పట్ల ఎవరైనా అలసత్వం ప్రవర్తిస్తే డిపార్ట్మెంట్ పరంగా చర్యలు తీసుకొన బడతాయని హెచ్చరించారు.

## ఎయిడ్స్ వ్యాధిపై అప్రమత్తత

**టీ మీడియా,సెప్టెంబర్ 14, గోదావరిఖని ప్రతినిధి:**




ఎయిడ్స్ వ్యాధి ప్రాణాంతక వ్యాధి అయినప్పటికీ వైద్యుల సలహా సూచనల మేరకు ఎఆర్ టీ మందులు ఎయిడ్స్ వల్ల వచ్చే రుగ్మతలను నయం చేసే అవకాశం ఉందని గోదావరిఖని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఐసీటీసీ కౌన్సిలర్ కట్కూరి శంకర్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు గోదావరిఖని మార్కండేయ కాలనీలోని గాంధీ డిగ్రీ కళాశాలలో శనివారం కళాశాల డిగ్రీ విద్యార్థులకు ఎయిడ్స్, హెచ్ఐవి వల్ల కలిగే నష్టాలపై వివరించారు. ఎయిడ్స్,హెచ్ ఐవి వ్యాధి మధుమేహం, రక్తపోటు లాంటి వ్యాధుల లాగే ఈ వ్యాధిని కూడా దీర్ఘకాలిక నియంత్రించడానికి వీలు కలుగుతుందని, రక్త మార్పిడి వల్ల తల్లి నుంచి బిడ్డకు కలుషిత సిరంజీ వల్ల ఎయిడ్స్ వ్యాధి సంక్రమిస్తుందన్నారు. యుక్త వయస్సులో యువత ఆకర్షణలకు లోను కారాదని, చదువుకునే సమయంలో చదువుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఎయిడ్స్, హెచ్ఐవి సోకకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఒకవేళ ఎయిడ్స్ బారిన పడి ఉంటే వైద్యుల సూచనల మేరకు జాగ్రత్తలు పాటిస్తూ మందులు వేసుకుంటే జీవిత కాలాన్ని మరింతగా పెంచుకునే అవకాశం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గాంధీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రవీందర్, అధ్యాపకులు సంపత్, ఐసిటిసి ల్యాబ్ టెక్నీషియన్ శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

## పూజా కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులు

**టీ మీడియా, సెప్టెంబర్ 14, వనపర్తి బ్యూరో :**



వివేకానంద యూత్ బండార్ నగర్ ఆధ్వర్యంలో అన్న ప్రసాదం కార్యక్రమం ఎనిమిదో రోజు పురస్కరించుకొని పూజా కార్యక్రమం పెద్ద ఎత్తున అన్న ప్రసాద కార్యక్రమంలో 1500 మంది భక్తులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో వనపర్తి బిజెపి జిల్లా అధ్యక్షులు డి. నారాయణ, జిల్లా ఇంచార్జ్ నరేందర్,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మున్నూరు రవీందర్, మాజీ జడ్పీ చైర్మన్ లోక్నాథ్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రామన్ గౌడ్, మాధవరెడ్డి,అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్, 24 వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి గజరాజుల తిరుమలేష్ , ఏర్పుల రవి యాదవ్, సాతర్ల రామకృష్ణ బాబన్న, చెన్నయ్య,కస్తూరి బంగ్లా జగదీష్ కుమార్, గజరాజుల రాము జింకల రాము,హదేకర అభిలాష్,కుమార్ , అంజి , చర్లపల్లి తేజ, ఏర్పుల నవీన్,సురేష్, వంశీ సాగర్,శుభాకర్, రఘు,శివ పాల్గొనడం జరిగింది.

## ఏరియా ఆసుపత్రి డివైసిఎంఓకు సన్మానం

**టీ మీడియా,సెప్టెంబర్ 14, గోదావరిఖని ప్రతినిధి:**




ఆర్. జీ-1, సింగరేణి ఏరియా ఆసుపత్రి డివైసిఎంఓ కిరణ్ రాజ్ కుమార్ కు ఏ సి ఎం ఓ గా ప్రమోషన్ వచ్చిన సందర్భంగా గుర్తింపు సంఘం ఏఐటియుసి నాయకులు డాక్టర్ కిరణ్ రాజ్ కుమార్ కు శాలువాతో సన్మానించి పూల బొకే అందజేశారు. శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ఎల్ ప్రకాష్ వైవి రావు,కే స్వామి, కందుకూరి రాజారత్నం, ఆర్ఎల్డీ పోశం, రవీందర్ శ్రీ రెడ్డి, మాదన మహేష్, రంగు శ్రీనివాస్,వెంకట్ రెడ్డి,గండి ప్రసాద్,దొంత సాయన్న, సామ్సన్, దాసరి అనిల్,వేముల అశోక్, భాస్కర్,ఏవీఎస్ ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

## రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో వరద బాధితులకు వితరణ

**టీ మీడియా, సెప్టెంబర్ 14, ఖమ్మం**




చైర్మన్ డాక్టర్ వెలిగేటి చంద్రమోహన్ మరియు కమిటీ సభ్యులు వరద ముంపు బాధితులకు సహకారం అందజేయుటకు ముందుగా తిరుమలాయపాలెం మండలం రాకాసి తండా గ్రామంనకు వితరణ సామాగ్రితో బయలుదేరారు. అంతకుముందు బాధితులకు అందించే వితరణ వస్తువులు వంట సామాగ్రి చీరలు దుప్పట్లు జిల్లా అదనపు కలెక్టర్ శ్రీ మధుసూదన్ నాయక్ గారికి చూపించి పంపిణీ చేయవలసిన గ్రామాలు లబ్ధిదారుల సంఖ్యను వివరించారు. శనివారం రాకాసి తండా నందు వంట సామాగ్రి చీరలతో పాటు దుప్పట్లు జతపరిచి పంపిణీ చేయడం జరిగినది. ఈ గ్రామ వాసులు సర్వం కోల్పోయారు 78 కుటుంబాలు గల ఈ గ్రామం కేవలం భూమి, కొన్ని ఇల్లు మాత్రం మిగిలింది. ఇది ఎంతో హృదయ విదారకరమైన సంఘటన. తదుపరి గ్రామం బంధం పల్లి నందు 31 కుటుంబాలకు కూడా వంట సామాను దుప్పట్లు పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు ఎస్ జనార్దన్ రావు, జిల్లా కార్యదర్శి జి.సూర్యప్రకాష్ రావు, మేనేజింగ్ కమిటీ సభ్యులు జల్లా వెంకటేశ్వర్లు, గజేంద్ర నాగేశ్వరరావు, వేగినాటి లక్ష్మయ్య, రాధాకృష్ణ, మల్లం ఆంజనేయులు, మూలగుండ్ల శ్రీహరి, ఉప్పలయ్య మరియు సాయి కుమార్ పాల్గొన్నారు.

## భయం గుప్పెట్లో ఏజెన్సీ గ్రామాలు

**టీ మీడియా, సెప్టెంబర్ 14 , కరకగూడెం ప్రతినిధి:**



కరకగూడెం మండలంలోని రఘునాథపాలెం అడవుల్లో ఈ నెల 5వ తారీఖు కూంబింగ్ లో భాగంగా గ్రేహౌండ్స్ పోలీసులకు మావోయిస్టులకు జరిగిన భీకర పోరులో లచ్చన్న దళానికి చెందిన ఆరుగురు ఎన్కౌంటర్ అయిన సంగతి తెలిసింది కాగా ఆ వెంటనే మావోయిస్టు పార్టీ భద్రాది కొత్తగూడెం జిల్లా సీతారామరాజు డివిజన్ కమిటీ (బీకే-ఏ ఎస్ ఆర్) ఆజాద్ పేరుతో లేఖని విడుదల చేస్తూ ఇది ముమ్మాటికి ప్రభుత్వ హత్యేనని విప్లవ ద్రోహులు ఇచ్చిన సమాచారంతోనే హత్యకు గురయ్యారని విప్లవ ద్రోహులకు గుణపాఠం తప్పకుండా చెబుతామని నెత్తుటి బాకీ తీర్చుకుంటామని హెచ్చరించడంతో ప్రజల్లో ఎప్పుడు ఏం జరుగుతుందోనని తీవ్ర భయాందోళనలతో ఉన్నారు ఎన్కౌంటర్ నిజ నిర్ధారణ కోసం తెలంగాణ రాష్ట్ర పౌర హక్కుల నేతలు వస్తున్నారనే సమాచారంతో మణుగూరు ప్రాంతంలో వారిని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ తరలించడంతో ఈ వార్త తెలిసిన ఏజెన్సీ గ్రామాల్లో భయాందోళనలు నెలకొన్నాయి.

## పోలీసుల శిబిరంపై మావోస్టుల మెరుపు దాడి?

**టి మీడియా,సెప్టెంబర్ 13,చత్తీస్ ఘడ్ :**




ఛత్తీస్గఢ్లోని పువ్వర్తిలో పోలీస్ క్యాంపుపై మావో యిస్టులు మెరుపు దాడి చేశారు. భద్రతా బలగాలే లక్ష్యంగా మావోయిస్టులు శిబిరంపై 20 రౌండ్ల కాల్పులు జరిపినట్లుగా అధికారులు చెబుతున్నారు..శుక్రవారం అర్ధరాత్రి రాకెట్ లాంఛర్లతో విరుచుకుపడ్డ మావోయిస్టులు అనంతరం కాల్పులు జరిపినట్టుగా తెలుస్తుంది.. వెంటనే తేరుకున్న భద్రతా బలగాలు మావోయిస్టులపై ఎదురుకాల్పులకు తెగబడ్డారు. చీకటి కావడంతో ప్రతిఘ టించలేక మావోయిస్టులు అడవిలోకి వెళ్లిపోయారు. దాడిలో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని పోలీసు అధికారులు వెల్లడించారు. కాగా శనివారం తెల్లవారు జాము నుంచి అటవీ ప్రాంతంలో భద్రతా దళాలు ఆపరేషన్ చేపట్టాయి. బస్తర్ ఫైటర్లు, డీఆర్జీ పోలీసులు సంయుక్తంగా ఈ ఆపరేషన్లో పాల్గొని మావోయిస్టుల కోసం వేట సాగించాయి. ఈ క్రమంలో భద్రతా బలగాలపైకి మావోయిస్టులు కాల్పులు జరిపారు. పోలీసుల ఎదురుకాల్పుల్లో ఓ మావోయిస్టు మృతి చెందాడు. ఘటనా స్థలం లో పెద్దఎత్తున ఆయుధా లు, మావోయిస్టుల సామ గ్రిని స్వాధీనం చేసుకున్న ట్లు వెల్లడించారు. ఈ ప్రాంతంలో ఇంకా గాలింపు కొనసాగుతోందని అధికా రులు వెల్లడించారు.

## గణనాధునికి కరెన్సీ నీరాజనం

- మనీ సహిత రమణీయ వేడుక

**టీ మీడియా, సెప్టెంబర్ 14, మంగళగిరి /పాల్వంచ:**



విఘ్నేశ్వర వైభవం మరో లెవల్..మంగళగిరి మెయిన్ బజార్ లో కొలువైన కరెన్సీ గణేష్ ఈసారి స్పెషల్ అట్రాక్షన్గా నిలిచారు. 2 కోట్ల 30 లక్షల కరెన్సీతో అలంకరించిన ఈ మండపం గురించి చెప్పతరమా.చూసి ముగ్దులవ్వాల్సిందే. మంత్రి నారా లోకేష్ మంగళగిరి కరెన్సీ గణనాధుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఇక భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలోని రాంనగనర్ వినాయక మండం కరెన్సీతో కళకళలాడిందిలా..నవరాత్రుల్లో భాగంగా ఏడో రోజు కోటి 10 లక్షల కరెన్సీతో ఇలా చక్కగా అలంకరించారు ఉత్సవ కమిటీ సభ్యులు. లక్ష్మీ గణపతి దర్శించి తరించారు భక్తులు.సంకల్ప గణపతి%ొ%శక్తి కొలది కొలువుదీర్చి భక్తితో కొలిస్తే కోరిన కోరికలు తీర్చే సులభ సాధ్యుడు వినాయకుడు. ఏ రూపాన కొలువుదీర్చినా.. ఏకాదంత.. లంబోదర.. విఘ్నవినాయక.. లక్ష్మీ గణపతి ..ఇలా ఏ పేరున పిలిచినా .. ఏ తీరునా కొలిచినా.. అంతర్ధారం భక్తి ప్రపత్తే. మంచి చేయమని మనసులో గట్టిగా కోరుకున్నది నిజం కావాలంటే విధిగా మట్టి గణపయ్యను పూజించాలి. ప్రకృతి గణపయ్యను మనం ఆరాధిస్తే ప్రకృతి మనల్ని కరుణిస్తుంది%ొ%జైబోలో మట్టి గణేశా.

## గణేష్ మండపాలను దర్శించుకున్న కార్మిక నాయకులు

- అన్నదానం కార్యక్రమాల్లో పాల్గొన్న నాయకులు

**టి మీడియా,సెప్టెంబర్ 13,జిన్నారం:**



మండలం బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని పలు మండపాలను కాంగ్రెస్ నాయకులు దర్శించుకున్నారు. లక్ష్మీనగర్ మరియు పోచమ్మ బస్తీ'లలో ఏర్పాటు చేసిన గణపతి మండపాలను రాష్ట్ర కార్మిక నాయకులు లక్ష్మా రెడ్డి మరియు వరప్రసాద్ రెడ్డి'లు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వాహకులతో కలిసి భక్తులకు అన్నదాన వితరణ చేశారు. గణపయ్య ఆశీస్సులతో ప్రజలంతా సుఖ:సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యువజన నాయకులు ప్రవీణ్ రెడ్డి దంపతులు, స్థానికులు రవితేజ సతీష్ , దిగంబర్ , వెంకీ సురేష్ సంతోష్ నారాయణ భాస్కర్ సాయి నవీన్ ఉత్సవ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## లక్ష్మారెడ్డికి కెటిఆర్ పరామర్శ

**టి మీడియా,సెప్టెంబర్ 14,నాగర్ కర్నూలు :**



మాజీ మంత్రి, బీఆర్ఎస్ నాయకులు లక్ష్మారెడ్డి ని కేటీఆర్ పరామర్శించారు. నాగర్ కర్నూల్ జిల్లా, తిమ్మాజీపేట మండలం, ఆవంచ గ్రామంలోని లక్ష్మారెడ్డి ఇంటికి వెళ్లి లక్ష్మారెడ్డి గారి సతీమణి చిత్రపటానికి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. లక్ష్మారెడ్డి పిల్లలతో మాట్లాడుతూ తల్లి లేని లోటు తీర్చలేనిదన్నారు. ఈ కష్ట సమయంలో మనో స్థైర్యాన్ని కోల్పోవద్దని లక్ష్మారెడ్డి కి సూచించారు. కేటీఆర్ తో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు లక్ష్మారెడ్డి ని ఓదార్చి ధైర్యం చెప్పారు.



## మెడికల్ చెకప్లు రద్దు చేయకపోతే ఉద్యమం

- కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ

**టీ మీడియా,సెప్టెంబర్ 14,గోదావరిఖని :**

సింగరేణి రామగుండం ఆర్జీ వన్ పరిధిలో సివిక్ మెయింటెనెన్స్ కాంట్రాక్టు కార్మికులకు మెడికల్ చెకపల పేరుతోవేదించొద్దని మెడికల్ చెకప్పుల విషయంలో సింగరేణి యాజమాన్యం పునరా ఆలోచన చేయాలని డిమాండ్ చేస్తూ కాంట్రాక్టు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ప్లే కార్డులతో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది.ఈ సందర్భంగా కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ నాయకులు కదారి సునీల్ తోకల రమేష్ మద్దెల శ్రీనివాస్,శనిగల శ్రీనివాస్ అబ్దుల్ కరీం శనిగరపు చంద్రశేఖర్ లు మాట్లాడుతూ...మెడికల్ చెకప్ లు వెంటనే,రద్దు చేయాలని యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. 25,30 సంవత్సరాల నుండి పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులు ఎలాంటి చట్టబద్ధ హక్కులకు నోచుకోక పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెరుగక ఒకపక్క ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతుంటే మెడికల్ చెకప్ ల పేరుతో ఉద్యోగ భద్రతకు అభద్రత నెలకొనే పరిస్థితులు ఉన్నాయని యాజమాన్యం సహృదయంతో రామగుండం ఆర్జీవన్ లో జరుగుతున్న మెడికల్ టెస్టులను వెంటనే రద్దు చేస్తూ సర్కులర్ జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్మికులు ఐక్యంగా మెడికల్ చెకప్ లకు వ్యతిరేకంగా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.మెడికల్ చెకప్ లు నిరసిస్తూ సెక్టర్ వన్ సెక్టర్ టు సివిక్ మెయింటెనెన్స్ కార్మికులు పోస్ట్ ఆఫీస్ దగ్గర నిరసన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కొమరమ్మ, చంద్రారెడ్డి, సతీష్, సారయ్య, రమ, కేతమ్మ, సుధాకర్, లక్ష్మి, దుర్గయ్య, శ్రీనివాస్, శేషు, తదితరులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్లో 12 కేసులు పరిష్కారం

- ఎస్ఐ రామ్మోహన్ రెడ్డి..

**టీ మీడియా, సెప్టెంబర్ 14, మహానంది:**



మహానంది పోలీస్ స్టేషన్ కు సంబంధించి లోక్ అదాలత్ లో 12 కేసులు పరిష్కారం అయినట్లు మహానంది ఎస్ఐ ఎన్.రామ్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. సమస్యలన ుపరిష్కరించుకోవడానికి వేదికలుగా లోక్ అదాలత్ ఎంతో ఉపయోగ పడుతుందన్నారు. ఒకరిపై ఒకరు కేసులు నమోదు చేసుకొని, కోర్టుల చుట్టూ తిరుగుతూ, సమయాన్ని వృధా చేసుకోవడంతో, పాటు డబ్బులు కూడా ఖర్చు అవుతాయన్నారు. లోక్ అదాలత్ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకుని, కేసుల పరిష్కారానికి పాటుపడాలన్నారు. కేసులు లోక్ అదాల ద్వారా త్వరగా పరిష్కారం అవుతాయని, ఇది కక్షిదారులందరూ గుర్తుంచుకోవాలని తెలిపారు.

# జూన్ నాటికి విజయవాడ విమానాశ్రయ విస్తరణ

- కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు



**టి మీడియా,సెప్టెంబర్ 14,గన్నవరం (విజయవాడ) :**
విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయ విస్తరణ పనులు వేగవంతం చేసి పూర్తి చేయాలని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అధికారులను ఆదేశించారు. కృష్ణా జిల్లా గన్నవరం విమానాశ్రయం విశిష్ట అతిథుల భవనంలోని కాన్ఫరెన్స్ హాల్లో రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి, అనకాపల్లి ఎంపి సిఎం రమేష్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు, సాధారణ పరిపాలన విభాగం ప్రిన్సిపల్ సెక్రెటరీ సురేష్ కుమార్, జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, ఇతర అధికారులతో కలిసి విజయవాడ విమానాశ్రయ విస్తరణ అభివృద్ధి పనుల పురోగతిపై ఆయన సమీక్షించారు. ఈ సమావేశంలో కేంద్ర మంత్రి మాట్లాడుతూ విజయవాడ విమానాశ్రయ అభివృద్ధి పనులు అత్యంత ప్రాధాన్యత కింద చేపడుతున్నామన్నారు. జూన్ 2025 నాటికి అన్ని పనులు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, ఆ దిశగా అధికారులు కృషి చేయాలని సూచించారు. ఇప్పటి వరకు 52 శాతం మాత్రమే పనులు పూర్తి చేయడం పట్ల ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. నిధులు, మెటీరియల్ కొరత లేదని, అయినప్పటికీ ఆలస్యానికి కారణాలపై ఆరా తీశారు. ఎడతెరపి లేకుండా కురిసిన వర్షాల కారణంగా పనులు కొంతమేర మందగించాయని, వేగవంతం చేసి నిర్దేశిత సమయానికి పనులను పూర్తి చేస్తామని అధికారులు తెలిపారు. విజయవాడ విమానాశ్రయ విస్తరణలో భాగంగా నెలకొన్న భూ సమస్యలు, కోర్టు వివాదాలు, ఏలూరు కాల్వపై వంతెన నిర్మాణం, రైతులకు పరిహారం చెల్లింపు వంటి సమస్యల పరిష్కారానికి కషి చేయాలని అధికారులకు కేంద్ర మంత్రి సూచించారు. ఈ సమావేశంలో గన్నవరం విమానాశ్రయ జనరల్ మేనేజర్ రామాచారి, డైరెక్టర్ లక్ష్మీ కాంత్ రెడ్డి, గన్నవరం మండలం తహసీల్దార్ శివయ్య తదితరులు పాల్గొన్నారు.



# గణపతికి ప్రత్యేక పూజలు చేసిన నిరంజన్ రెడ్డి దంపతులు

**టీ మీడియా, సెప్టెంబర్ 14, వనపర్తి బ్యూరో:**
మట్టి గణపతి పూజ చేయండి. ప్రకృతి పర్యావరణాన్ని కాపాడండి. వనపర్తి జిల్లా కేంద్రంలో ని హనుమాన్ టెకిడ్ మట్టి గణపతినీ దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి దంపతులు.హనుమాన్ టేకిడ్ బాలంజనేయ యూత్ ప్రతిష్టించిన మట్టి గణపతికి మాజీ చైర్మన్,కౌన్సిలర్ బండారు.కృష్ణ ఆహ్వానం మేరకు గౌరవ సింగిరెడ్డి.వాసంతి నిరంజన్ రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ప్రకృతి పర్యావరణాన్ని కాపాడుటకై మట్టి గణపతులను ప్రతిష్టించాలని పిలుపునిచ్చారు.ఆ విఘ్నేశ్వరుడు ప్రజలందరిని అష్టఐశ్వర్యాలతో సుఖసంతోషాలతో చూడాలని ప్రార్థించారు.ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించుకోవాలని నిర్వాహకులకు సూచించారు.నిరంజన్ రెడ్డి దంపతులను బాలాంజనేయ యూత్ సభ్యులు ఘనంగా సన్మానించారు.ఈ పూజ కార్యక్రమములో మాజీ వైస్ చైర్మన్ వాకిటి.శ్రీధర్,కౌన్సిలర్ ఉంగ్లమ్.అలేఖ్య తిరుమల్,గంధం.పరంజ్యోతి, డాక్టర్. డ్యానియల్, స్టార్.రహీమ్,చిట్యాల.రాము,బండారు. భరత్,శ్రీకర్ గౌడ్,అభిషేక్, శేషికాంత్, సూర్యకుమార్, వినయ్,గిరి,ఖాదర్యా,తోట.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ భాష..జాతీయత నిలబెట్టేది హిందీ

- పాఠశాల ప్రధానోపాధ్యాయులు



**టీ మీడియా, సెప్టెంబర్ 14, పెద్ద ధర్నాల :**
పెద్ద దోర్నాల మండలంలోని చిన్న దోర్నాల మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ హిందీ ది నన్ వేడుకలను ఘనంగా ముందుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు. మండల శీను. భారతమాత చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ.భారతదేశం వివిధ సంస్కృతులకు, విభిన్న భాషలకు, విభిన్నమైన నాగరికతలకు నెలవు. దేశంలోని ప్రతి రాష్ట్రానికి ఒక ప్రాంతీయ భాష ఉంది. అంతేకాదు ఒకే రాష్ట్రంలో కొన్ని గిరిజన ప్రాంతాలకు వెళితే అక్కడి వారి భాష మరొకలా ఉంటుంది. ఆయా వర్గాల వారు మరొకరితో మాట్లాడుకునేందుకే అనుసంధానంగా వ్యవహరించేదే భాష. ఈ భాష ద్వారానే మరొక వ్యక్తికి మనం చెప్పాలనుకునేది చేరుతుంది. ఇక సెప్టెంబర్ 14వ తేదీకి ప్రాధాన్యత ఉంది. ఈరోజు హిందీ దివస్ దినోత్సవంను దేశం జరుపుకుంటోంది.మన దేశంలో అత్యధికంగా హిందీ మాట్లాడే రాష్ట్రాలు ఉన్నాయి. ప్రపంచ భాషల్లో అత్యధికంగా మాట్లాడే భాషలను పరిశీలిస్తే హిందీ నాల్గవ స్థానంలో నిలిచింది. హిందీకి ముందు మొదటి స్థానంలో ఇంగ్లీష్ ఉండగా, రెండవ స్థానంలో స్పానిష్. మూడవ స్థానంలో మాండరిన్ భాషలు ఉన్నాయి. హిందీ దివాస్ రోజున విద్యార్థులకు ఆయా సంస్థల్లో పనిచేసే ఉద్యోగస్తులకు పలు పోటీలు నిర్వహిస్తారు. ఎస్సే రైటింగ్, పోస్టర్ మేకింగ్, క్విజ్, డిబేట్లు లాంటివి నిర్వహించి హిందీ భాష యొక్క ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు వివరించారు. అనంతరం హింది సబ్జెక్టులో అత్యధిక మార్కులు వచ్చిన విద్యార్థులకు ప్రైజులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు. సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.




# పేదలకు గౌసుద్దీన్ నిత్యావసర వస్తువుల పంపిణి

- ప్రజా సేవకుడు గౌసుద్దీన్

**టీ మీడియా, సెప్టెంబర్ 14,కారేపల్లి :**
బీఆర్ఎస్ మైనార్టీ జిల్లా నాయకులు ఎస్కె.గౌసుద్దీన్ శనివారం కారేపల్లిలోని పేదలకు నిత్యావరస వస్తువులను అందజేశారు. ఇంటింటికి తిరిగి నిత్యావసర వస్తువులు, దుప్పట్లను అందజేశారు. ఈసందర్బంగా గౌసుద్దీన్ మాట్లాడుతూ కూలి పనులు చేతకాక ఇంటి వద్దనే ఉంటున్న వారు, అనారోగ్యంతో బాధపడుతున్న పేదలకు తన వంతు సాయం చేస్తున్నట్లు తెలిపారు. పేదలు ఎవరు పస్తులుండవద్దనే ఆశయంతో నిత్యావసర వస్తువులు అందజేస్తున్నట్లు తెలిపారు. నిత్యం పేదలకు అనేక విధాలుగా సేవలందిస్తున్న గౌసుద్దీన్ ను ప్రతి ఒక్కరు కొనియాడుతున్నారు. ఏ పన్కెనా తానున్నాంటూ ముందు వచ్చి బాధలు తీరుస్తున్నారని పేదలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఈకార్యక్రమంలో మైనార్టీ నాయకులు ఖలీలుల్లాఖాన్ తదితరులు పాల్గొన్నారు.



# సీ.సీ.కెమెరాలు ప్రారంభించిన డీఎస్పీవేంకటేశ్వర్ రావు

**టీ మీడీయా, సెప్టెంబర్ 14, చిన్నంబావి :**
మండలం లోని బెక్కెం గ్రామంలో గ్రామస్తుల సహకారం తో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను డీఎస్పీ వేంకటేశ్వర్ రావు, ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమనే విషయాన్ని ప్రజలు గుర్తించాలన్నారు. ప్రస్తుత సమాజంలో దొంగతనాలు, దాడులు పెరిగిపోయాయని నియంత్రించడంతో పాటు నిందితులను గుర్తించి పట్టు కోవడంలో సీసీ కెమెరాలు ప్రధాన భూమిక పోషిస్తున్నాయని వెల్లడించారు.గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చిన ఎస్ఐ పబ్బతి రమేష్, ని అభినందించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు ఇదన్న యాదవ్, రైతు కమిటి అధ్యక్షుడు హనుమంతు, సభ్యులు బాల కిష్టయ్య, కాంతయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు మందడి కృష్ణ, రాజు, గ్రామస్థులు,తదితరులు,పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు పాటుపడాలి

- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**టీ మీడియా, సెప్టెంబరు14, వనపర్తి బ్యూరో :**
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరం పాటించిన సాధించిన నాడే ఆయనకు ఘనమైన నివాళి అందుతుందని ప్రతి ఒక్కరం ఆయన ఆశయ సాధనకు పాటుపడాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.పెబ్బేరు మండలం కంచిరావు పల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో శనివారం ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేకు గ్రామస్తులు డప్పు వాయిద్యాల మధ్యన కోలాటం ఆటపాటలతో ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆయన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరివాడని ఆయన ఆలోచనల కార్యాచరణమే మన భవిష్యత్ తరాలకు పునాదులుఅయిందనిఎమ్మెల్యేపేర్కొన్నారు.గ్రామాల్లో మహానుభావుల విగ్రహాలు ఏర్పాటు చేసుకోవడం వారి ఆశయాల సాధన కోసం కట్టుబడి ఉన్నామని సూచించడమే అవుతుందని మనం ప్రతి ఒక్కరం మహానుభావుల ఆశయాల సాధన కోసం పాటుపడాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.అంబేద్కర్ విగ్రహం వద్ద తాను హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేయిస్తానని ఎమ్మెల్యే గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఈశకార్యక్రమంలో పెబ్బేరు మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, గ్రామ నాయకులు భాస్కర్, నాగరాజు, కోటి ,శ్యాము, మండల నాయకులు సురేందర్ గౌడ్ రంజిత్ కుమార్, భాను ప్రకాష్ రెడ్డి, కంచరపల్లి గ్రామ పెద్దలు మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

# నెత్తురు మరిగిన చిత్తూరు జిల్లా ఘాట్ రోడ్లు

## 3 రోజుల్లో 3 డెడ్లీ యాక్సిడెంట్స్



**టి మీడియా,సెప్టెంబర్ 14,తిరుపతి:**
ఘాట్ రోడ్లు రక్తమోడుతున్నాయి. ముఖ్యంగా తిరుపతికి దారితీస్తున్న ఘాట్లలో ప్రమాదం పొంచి ఉంది. భారీ ట్రాఫిక్ వల్ల.. అతివేగం కూడా తోడవడంతో ఈ ప్రమాదాలు జరుగుతుండడం వల్ల.. ప్రతీ నెలా పదుల సంఖ్యలో జనాలు ప్రాణాలు వదులుతున్నారు.చిత్తూరు జిల్లాలో మూడు రోజుల్లో మూడు ప్రమాదాలు అది కూడా ఘాట్‌రోడ్లలోనే జరగడం భయాందోళనలను రేకెత్తిస్తోంది. ఈనెల 12న టమాటా లోడుతో వస్తున్న కంటైనర్ లారీ.. ఘాట్ రోడ్డు మలుపులో అదుపుతప్పి ఇన్నోవా కారుపై ఒరిగి పడింది. దీంతో ఇన్నోవా కారు అణిగిపోయి అందులో ఉన్న ముగ్గురు దుర్మరణం పాలయ్యారు. ఒకరు తీవ్రంగా గాయపడ్డారు. తిరుపతి జిల్లా చంద్రగిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని భాకరాపేట ఘాట్ రోడ్డులో ఈ ప్రమాదం జరిగింది. పీలేరు మీదుగా తిరుపతికి వస్తూ మార్గమధ్యంలో భాకరాపేట ఘాట్ రోడ్డు మొదటి మలుపులో అదుపు తప్పి పక్కనే ఎదురు వెళుతున్న ఇన్నోవా కారుపై ఒరిగిపోయింది. తిరుమల వెళ్లి తిరుగు ప్రయాణంలో ఈ ప్రమాదానికి గురయ్యారు.ఈనెల 13 అంటే.. శుక్రవారం.. చిత్తూరు జిల్లా పలమనేరు నియోజకవర్గ పరిధిలోని బంగారుపాళ్యం మండలం మొగిలి ఘాట్ వద్ద బస్సు, లారీలు ఢీకొన్నాయి. ఈ ఘటనలో ఏడుగురు చనిపోయారు. మరో 30 మంది గాయపడ్డారు. చిత్తూరు వైపు నుంచి పలమనేరు వెళుతున్న ఆర్టీసీ బస్సును.. ఐరన్ లోడ్‌తో వస్తున్న లారీ ఢీకొట్టడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఘాట్ రోడ్డులో అతివేగంతో వచ్చిన లారీ అదుపుతప్పి డివైడర్ దాటి పక్క రోడ్డులో వస్తున్న బస్సును ఢీకొట్టింది. అనంతరం రెండు వాహనాలు మరో లారీ మీదకు దూసుకెళ్ళాయి. ఈ ఘటనలో బస్సు డ్రైవర్‌తో పాటుగా ఏడుగురు చనిపోయారు. లారీలోని ఇనుప చువ్వల కింద ఇరుక్కుని కొంతమంది చనిపోయారు. గాయపడిన వారిలో కొంతమంది పరిస్థితి ఇప్పటికీ విషమంగా ఉంది. చికిత్స కోసం వారిని చిత్తూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. దీంతో బాధితుల ఆక్రందనలతో ఆస్పత్రి ప్రాంగణం వద్ద ఉద్విగ్న వాతావరణం ఏర్పడింది.ఇక శనివారం మరో ప్రమాదం అదే ఘాట్‌రోడ్డులో జరిగింది. శుక్రవారం ప్రమాదం జరిగిన ప్రదేశానికి అతి దగ్గర్లో కారు ప్రమాదానికి గురైంది. తిరుపతి వెళ్లొస్తున్న ఓ కుటుంబం ఈ ప్రమాదానికి బలైంది. బంగారుపాళ్యం మండలం గాజులపల్లి మొగలి ఘాట్‌కు దగ్గర్లో కారు టైరు ఒక్కసారిగా పేలడంతో డివైడర్‌కు ఢీకొట్టింది. ఇద్దరు అక్కడికక్కడే చనిపోగా.. ఐదుగురు గాయపడ్డారు. వారిలో ఓ చిన్నారి ఉంది. తిరుమలకు వచ్చి బెంగళూరుకు తిరిగి వెళుతుండగా ప్రమాదం జరిగింది. క్షతగాత్రులను చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలిచారు.

మొదటి పేజీ తరువాయి

# డాక్టర్ల దగ్గరకు సీఎం మమత

## వి వాంట్ జస్టిస్ అంటూ నినాదాలు



**టి మీడియా,సెప్టెంబర్ 14,కోల్‌కతా:**
దాదాపు 35 రోజులుగా ఆందోళన చేస్తున్న డాక్టర్లపై తమ ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోదని బెంగాల్ సీఎం మమతా బెనర్జీ స్పష్టం చేశారు. కోల్‌కతా స్వాస్థ భవన్ ఎదుట నిరసన తెలుపుతున్న డాక్టర్ల దగ్గరకు మమతా బెనర్జీ వచ్చారు. ముఖ్యమంత్రిగా మాట్లాడేందుకు రాలేదని, దీదీగా వచ్చాని అన్నారు. మమతా బెనర్జీ మాట్లాడుతున్న సమయంలో డాక్టర్లు %-% వి వాంట్ జస్టిస్ అంటూ నినాదాలు చేస్తూనే ఉన్నారు. నిరసనలు విరమించి విధుల్లో చేరాలని మమతా బెనర్జీ విజ్ఞప్తి చేశారు. సెప్టెంబర్ 17న సుప్రీంకోర్టులో విచారణ ఉందని డాక్టర్లకు గుర్తు చేశారు. దోషులు తన స్నేహితులు కాదు, శత్రువులు కాదని మమతా బెనర్జీ తెలిపారు. తాను వారిపై చర్య తీసుకుంటానని హామీ ఇచ్చారు. యూపీ పోలీసుల తరహాలో తాను డాక్టర్లపై ఎస్మా ప్రయోగించనని అన్నారు. ఉద్యమాల నుంచి తాను వచ్చానని మమతా గుర్తు చేశారు. రాత్రంతా డాక్టర్లు వర్షంలో తడుస్తూ ఉన్నారని తెలిశాక తాను నిద్రపోలేదని ఆమె భావోద్వేగానికి గురయ్యారు.మరో వైపు రోగుల సంక్షేమ కమిటీలను రద్దు చేస్తున్నట్టు సీఎం మమతా బెనర్జీ ప్రకటనను స్వాగతిస్తున్నామని ఆందోళన చేస్తున్న డాక్టర్లు తెలిపారు. కాని తమ డిమాండ్ల విషయంలో వెనక్కి తగ్గేది లేదని కుండబద్ధలు కొట్టినట్టు చెప్పారు. తమ డిమాండ్లను సీఎం అంగీకరించాలని కోరారు.

# ముమ్మరంగా వాహనాల తనిఖీలు



**టీ మీడియా, సెప్టెంబర్ 14, మహానంది:**
మహానంది మండలం గాజులపల్లె గ్రామ పరిధిలోని బోయలకుంట్ల మెట్ట వద్ద మహానంది ఎస్సై ఎన్ .రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ముమ్మరంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీల్లో సరైన దృవపత్రాలు, హెల్మెట్ లేని 15 మంది వాహనదారులకు జరిమానాలు విధించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రతి ఒక్కరు వాహనాలతో బయటకు వెళ్లేటప్పుడు, వాహనానికి సంబంధించిన ధ్రువ పత్రాలు, లైసెన్స్,ఉండాలని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని వాహనదారులను హెచ్చరించారు. సురక్షిత ప్రయాణానికి ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, చాలామంది ద్విచక్ర వాహన చోదకులు హెల్మెట్ ధరించని, కారణంగానే రోడ్డు ప్రమాదాల్లో మృత్యువాత పడుతున్నారని తెలిపారు. తలకు తీవ్రగాయాలు పాలై చికిత్స అందక ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు.ట్రిపుల్ రైడింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్, మైనర్లు డ్రైవింగ్ చేయటం, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయటం, తదితర నేరాల నుంచి దూరంగా ఉండాలని తెలిపారు. చట్టానికి అనుగుణంగా ప్రవర్తిస్తూ క్రమశిక్షణతో మెలగాలన్నారు.హెల్మెట్ తప్పనిసరి నిబంధన పకడ్బందీగా అమలు చేస్తున్నట్లు చెప్పారు. నిబంధన ఉల్లంఘించే వారికి జరిమానాలు విధిస్తున్నామన్నారు. వాహనదారులందరూ హెల్మెట్ తప్పనిసరిగా ధరిస్తూ, పోలీస్ శాఖ అమలు చేస్తున్న నియమ నిబంధనలను ప్రతి ఒక్కరూ తూచా తప్పకుండా పాటించాలని కోరారు.

టీ మీడియా జర్నలిజం విభాగం
మీరు ఉత్తమ జర్నలిస్ట్‌గా తయారవ్వాలి అనుకొన్నరా....
ఇంకెందుకు వెంటనే సంప్రదించండి
టీ మీడియా జర్నలిజం శిక్షణ కేంద్రం
ఈ సెల్ 8919710365 కి జర్నలిజం అని మెసేజ్ చేయండి చాలు
నోట్ : ఎటువంటి ఉచిత సేవలు లేవు
- సమాచారం సేకరణ
- వార్తా రచన
- న్యూస్ ఎడిటింగ్
- మీడియాలో మార్కెటింగ్
- న్యూస్ ఫోటో ఎడిటింగ్
T MEDIA
GSTIN:36FDKPS1308P1ZX
టి-మీడియా
సామాజికం... ప్రజల పక్షం...
epaper,www.tmedia.net.in YouTube facebook